

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,5 జనవరి 2026

8 పేజీలు


### విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు

# ప్రభుత్వం చర్యలు

**- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు,మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో రానున్న రోజులలో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్రగృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధశాఖ మంత్రి కొలుసు పార్థసారధిచెప్పారు. నూజివీడులోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పత్రికా విలేఖరుల సమావేశంలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారులకు వస్తే చార్జీలు పెంచబోమని మాటకు తాము కట్టుబడి ఉన్నామని,అంతేకాక ప్రస్తుతంఉన్నా విద్యుత్‌చార్జీలు తగ్గించేందుకు సిఎంచర్యలు తీకుంటున్నార న్నారు. ప్రజలకు మంచి చేసే తమ ప్రభుత్వం ట్రూ డౌన్‌తో 4789కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా తగ్గించిందన్నారు.2019 ముందుతమ ప్రభుత్వ సమయంలో వేలాది కోట్ల రూపాయలతో సోలార్,విండ్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి రూ.2.49లకే విద్యుత్ అందిస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, కక్షపూరిత ధోరణితో గతప్రభుత్వం వ్యవహరించిందన్నారు.సోలార్,విండ్ విద్యుత్ సంస్థలు2రూపాయల 49 పైసలకే విద్యుత్ సరఫరాల చేస్తామన్నా గత ప్రభుత్వంవాటిని వ్యతిరేకించి,రూ.5.19,రూ.5.50 రూపాయల అధిక రేట్లకు ఓపెన్ మార్కెట్ లో విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకుని, విద్యుత్ భారాన్ని ప్రజల నెత్తిన వేశారన్నారు.గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా ట్రూ అప్ పేరుతో4789 కోట్ల

- తరువాయి 2లో..

### డయాలసిస్ సెంటర్లో మరింత

# మెరుగైన వైద్య సేవలు

**- అదనపు బెడ్‌లను ప్రారంభించిన మంత్రి రామానాయుడు**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా అన్ని సౌకర్యాలు పెంచుతున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ నందు అదనపు రెండు బెడ్‌లను కూటమి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.వైద్య సేవలు పొందుతున్న రోగులను పలకరించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు డయాలసిస్ రోగులకు సంబంధించి యాభై వంద కిలోమీటర్ల దూరంలో గల రాజమండ్రి, అమలాపురం, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, కొన్ని సందర్భాల్లో స్లాట్ వలన అర్ధరాత్రి సైతం వెళుతున్నామని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు.గత వైసిపి ప్రభుత్వం లో ఆ నాయకులను కలిసి కోరగా చేస్తామని చెప్పి కాలయాపన చేశారే గాని అసలు పట్టించుకోలేదని తెలిపారు. మీ పాలకొల్లులో డయాలసిస్ సెంటర్ ను మీరైనాఏర్పాటుచేయాలని కోరగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

- తరువాయి 2లో..

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**- మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను సోమవారం మండల, డివిజనల్ ,మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈ నెల 5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజిఆర్‌ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ

- తరువాయి 2లో..

# మార్పు కోసం ఆరాటం

**- అమల్లోకి రెవిన్యూ క్లినిక్‌లు - కొత్త పాస్ పుస్తకాలు పంపిణీకి శ్రీకారం**

**- అసైన్డ్ భూములకు మోక్షం - కూటమి పాలనలో సరికొత్త మార్పులు**

**ఏలూరు,సూర్యప్రతినిధి:** కొత్త ఏడాదిలో అడుగు పెట్టిన నేపథ్యంలో కూటమి తన పాలనలో అంతే కొత్తదనం, మార్పుకు దిగింది. ప్రత్యేకంగా రెవిన్యూ సమస్యలు దీర్ఘ కాలికంగా పేరుకు పోయాయి. గత ప్రభుత్వంలో ఉన్న సమస్యే ఇప్పటికి కొనసాగడంతో జనం విసిగి పోయిన విషయం కూటమి ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ప్రత్యేకంగా భూమి సమస్య తీర్చేందుకు యంత్రాంగంను రంగంలో దించింది. ముందుగతంలో జారీ చేసిన పట్టాదార్ పాస్‌బుక్‌లస్థానంలో కొత్తవి అందించేందుకు అధికారులు కదిలారు. పాతపాస్ బుక్‌ల




మీద అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటో ఉండేవి ఇప్పుడు వాటిని తొలగించడంతో పాటు తప్పులను సవరించి

- తరువాయి 2లో..

# గ్రామీణ రహదారులకు ప్రభుత్వం పెద్దపీట

**- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**

**ఉండి,మేజర్‌న్యూస్:**గ్రామీణప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిప్యూటీ స్పీకర్‌ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. ఆదివారం 2.65 కోట్ల రూపాయల వ్యయంతో సుమారు6 కిలో మీటర్ల మేర నిర్మించనున్న తారు రోడ్డు ,సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి

- తరువాయి 2లో..



### ప్రజా సమస్యల పరిష్కారానికి

# మీ కోసం కాల్ సెంటర్

**- నేడు జిల్లా వ్యాప్తంగా పిజిఆర్‌ఎస్**

**: జిల్లా కలెక్టర్ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజాఫిర్యాదుల పరిష్కారవ్యవస్థను సోమవారం ఈ నెల 5న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్సైట్ నందువారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల

- తరువాయి 2లో..

# మార్పు కోసం ఆరాటం

మొదటిపేజి తరువాయి

యజమానులకు అందించే ప్రక్రియను కలెక్టర్ వెట్రిసెల్వి దెందులూరు మండలంలో లాంచనంగా ప్రారంభించారు. భూమి రీ సర్వే చాలకాలం పాటు సాగినా ఎక్కడికక్కడ భూ సమస్యలు అలాగే కొనసాగాయి. దీనితో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విధానం ప్రక్షళన చేయాలనీ సంకల్పించి ఆమేరకు రెవిన్యూను అప్రమత్తం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇప్పుడు కొత్త పాస్ బుక్‌ల పంపిణీ ఒక గాడిలో పెట్టినట్టు అయింది. కొత్త పాస్ పుస్తకాలు ఇచ్చినా, వాటిలో అనేకం తప్పులు ఉన్నట్టు చెబుతున్నారు.

**అసైన్డ్‌కు మోక్షం –** ఇది ఇలా ఉండగా ఇంకోవైపు ఐదు రకాల భూములు పై ఉన్న అడ్డంకులు పూర్తి గా తొలగించాలని భావిస్తున్నారు. దీనికి వీలుగా ఇప్పటికే రెవిన్యూ మంత్రి ఉత్తర్వులు ఇచ్చారు. దీని ప్రకారం ఉమ్మడి పశ్చిమలో ఉన్న అసైన్డ్ భూములులో ఉన్న వివాదాలు పూర్తిగా తొలగేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే అనేక విజ్ఞాపనలు కలెక్టర్ దగ్గర నుంచి తహసీల్దార్ వరకు పెండింగ్ లో ఉన్నాయి. కొత్త ఏడాది లో వీటి పరిష్కారం కు కింది స్థాయిలో వీఆర్వో లకు కొన్ని అధికారాలు కల్పిస్తూ ఇంకో వైపు ఎదురయ్యే వైఫల్యాలకు బాధ్యులను చేయనున్నారు. అలాగే ఇప్పటివరకు మండల తహసీల్దార్లు ఉన్న అధికారాలు చాలా వరకు సచివాలయాల ఏర్పాటుతో హరించుకు పోయాయి. తాజాగా కూటమి ప్రభుత్వం తహసీల్దార్‌లకు మరికొన్ని అధికారాలు బాదలయించారు. అలాగే రెవిన్యూ వ్యవహారం అంటే అంతా కలెక్టర్ స్థాయి కే పరిమితం అయ్యేవి. కానీ దీనిని గమనించి గుర్తించిన

ఐదు రకాల భూములు విషయం లో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో లకు కు పని విభజన చేశారు. ఈ కారణం గా కొంతలో కొంత భూ సమస్యలు పరిష్కారం కాగలవని భావిస్తున్నారు. ఏలూరు జిల్లా లో చింతలపూడి, నూజివీడు, దెందులూరు వంటి నియోజకవర్గలలో పెద్ద సంఖ్య లో ప్రజలు లాభ పడతారని అంచవేస్తున్నారు.

– రెవిన్యూ క్లినిక్‌ల ఏర్పాటు –

ప్రతి వారం నిర్వహించే ప్రజాసమస్యల పిర్యాదు ల స్వీకారణ లోను పెనుమార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రజా విజ్ఞప్తుల స్వీకరణలో వాటి పరిష్కారానికి వీలుగా ఐదు ప్రత్యేక డిస్కషన్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. ఈ డెస్క్ కారణంగా వివిధ వివాదాలు పరిష్కారం సులువు అవుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త విధానం పంపు కొంతలో కొంత ప్రజలకు సానుకూలంగా ఉపయోగపడుతుందని అచ్చిన వేస్తున్నారు. ఈ కారణంగా అధికారులు సైతం త్వరితిగతిన నిర్ణయాలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన స్పష్టంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## గ్రామీణ రహదారులకు ప్రభుత్వం పెద్దపీట

మొదటిపేజి తరువాయి

విచ్చేసిన ఆయనకు కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళ్ల మండలం సీసలి గ్రామం నుండి ఉండి మండలం వాంద్రం వరకు ఆరు కిలోమీటర్ల వేరా రహదారి నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. దాదాపు 4గ్రామాల మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందని తద్వారా గ్రామాల మధ్య అనుసం ధానం పెరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ తోట ఫణిబాబు తోపాటు ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్

మొదటిపేజి తరువాయి

పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలోకూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడాసమర్పించు కోవచ్చునన్నారు.

ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సేవకు మరింత అందుబాటులో ఉండేందుకే వట్టిగడ్డలో పార్టీ కార్యాలయం

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రజా సేవకు మరింత అందుబాటులో ఉండేందుకే మండలంలోని వట్టిగడ్డ గ్రామంలో పార్టీ కార్యాలయం ప్రారంభించి గృహప్రవేశం చేయడం జరిగిందని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి పార్టీ కార్యాలయం రంపచోడవరంలోని ఉందని మరో పార్టీ కార్యాలయం వట్టిగడ్డలో ప్రారంభించామన్నారు. ఇక్కడ వరకు రావడానికి వీలుగాని నియోజకవర్గ ప్రజలు రంపచోడవరం పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు అందజేస్తే పీఏలు తమకు చేరుస్తారని నియోజకవర్గ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. రాజవొమ్మంగి మండలంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ప్రతి పంచాయతీ తిరగాల్సిన అవసరం ఉంది కాబట్టి సంక్రాంతి తర్వాత ముందుగా రాజవొమ్మంగి మండలంలో పంచాయి తీలు పర్యవేక్షణకు వెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే శిరీష దేవి అన్నారు. ప్రజా సేవలో అందుబాటులో ఉండేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె పేర్కొన్నారు.

# సనాతన ధర్మంతో... ధర్మ పరిరక్షణ



– ఆత్రేయపురంలో హిందూ సమ్మేళనం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** యుగ యుగాలుగా సనాతన ధర్మంతోనే ధర్మ పరిరక్షణ కొనసాగుతుందని తద్వారా శాంతి వెల్లివిరుస్తుందని కాకినాడ శ్రీపీఠం పరిపూర్ణానంద సరస్వతి అన్నారు. ఆదివారం మండల కేంద్రం ఆత్రేయపురంలోని టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన హిందూ సమ్మేళనం ఆర్ఎస్ఎస్ నూరు వసంతాల వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వ్యవసా ధపకుడు పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షుడిగా డాక్టర్ ముదునూరి సీతారామరాజు సందీప్, మహిళా వక్తగా పులవర్తి శ్యామలా చెల్లాయమ్మ వ్యవహరించారు. ప్రధాన వక్తగా కన్యాకుమారి వివేకానంద కేంద్రం సంపర్క ప్రముఖ ఆదర్శనీయ సదాశివ తన ప్రధానోపాన్యాసంలో హిందూ హిందువుగా జీవిస్తే మత మార్పిడి అనేది ఉండదని అన్నారు. పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ త్రాతయుగం, ద్వాపరయుగం, కలియుగం యుగం ఏదైనా హైందవ ధర్మం శాంతి ప్రేమ దయా గుణాలను ఆభరణాలుగా ధరించి ప్రపంచ శాంతిని కోరుకుంటుందని అన్నారు. విశిష్ట అతిథిగా పూజ్యశ్రీ రామచంద్రశేఖర్ స్వామీజీ కాకినాడ శ్రీపీఠం పరిపూర్ణానంద సరస్వతి స్వామీజీ వారి శిష్యులు శ్రీ రామాయణ రత్న సుధాకర బిరుదాంకితులు అమ్మ, ఆవు హిందూ సమాజంలో ఏ విధంగా విశిష్టమైనవో విపులంగా చెప్పారు ఈ కార్యక్రమనిర్వాహకులు మహర్షి రామరాజు, గాదిరాజు ప్రసాదరాజు, ఆటపాకల శ్రీనివాస్, పేరూరి నాగేశ్వరరావు, చంపాటి అనిల్ కృష్ణ, ముదునూరు సురేష్ రాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, మాజీ ఎంపీపీ పి.ఎస్.రాజు, తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్, దేవస్థానం పాలకమండలి సభ్యులు శిష్ట సూర్య కుటుంబరావు, ఏపుగంటి సుబ్బారావు, చిటికెన సత్యనారాయణ, గొట్టుముక్కల గోపిరాజు, చేకూరి కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు

మొదటిపేజి తరువాయి

రూపాయలు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందన్నారు. భారం ప్రజలపై వేయకుండాతమ ప్రభుత్వమే భరిస్తుందని,తమ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనకు ఇది నిదర్శనమన్నారు. ఒక విజనరీ కలిగిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలకు సుపరిపాలన ఫలాలు అందుతున్నా యన్నారు. ప్రజలకు తమకు ఇచ్చిన అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కస్టోడియన్‌గా ఉన్నారన్నారు. గత నవంబర్ నుండి తమప్రభుత్వం విద్యుత్‌రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నదని, యూనిట్ కి 13 చొప్పున తగ్గించామన్నారు. 2019 నాటికి తమ ప్రభుత్వం హయాంలో విద్యుత్ రంగంలో మిగులు విద్యుత్ తో ఉంటే దానిని గత ప్రభుత్వం లక్షన్నర కోట్ల రూపాయల అప్పుతో విద్యుత్ రంగాన్ని అదోగతి పాలు చేసిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా, పర్యాటకంగా, సాఫ్ట్ వేర్ రంగాలను అభివృద్ధి చేసి రాష్ట్రాభివృద్ధి ని గాడిలో పెట్టామన్నారు. సోలార్, విండో, బయో విద్యుత్ రంగాలలో 80 గిగావాట్ల విద్యుత్‌ను తక్కువ ధరకు తీసుకునే విధంగా అగ్రిమెంట్ తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషిచేస్తున్నారని, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి బాటలో నిలిపేందుకు విదేశాల నుండి లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఒప్పించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, వీటి ద్వారా రాష్ట్రంలోని లక్షలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సూర్య ఘర్ యోజన పథకం కింద పేదలకు సోలార్ విద్యుత్ యూనిట్లు అందిస్తున్నామని,ఎస్సీ,ఎస్టీ లకి నూరు శాతం సబ్సిడీ, బీసీ లకు అదనంగా 50 వేలు అదనంగా సబ్సిడీ అందిస్తున్నామన్నారు. రైతులు పొలాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటుచేసుకుంటే ప్రోత్సాహం అందిస్తామని మంత్రి పార్థసారథి తెలిపారు.

## డయాలసిస్ సెంటర్లో మరింత మెరుగైన వైద్య సేవలు

మొదటిపేజి తరువాయి

వెంటనే ఏర్పాటు చేసే బాధ్యత నాదంటూ ఇచ్చిన మాట నిల బెట్టుకునేలా యాడాది లోపల సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో తొలిగా మంజూరు చేసిన రెండిట్లో ఒకటి పాలకొల్లుకు తీసుకురావడం జరిగిందన్నారు. డయాలసిస్ సెంటర్ ను ఐదు బెడ్ లతో ప్రారంభించిన నేడు 9 కి చేరుకున్నాయని, రోజుకి 27 మంది వరకు సేవలు అందుతున్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధురి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు,కర్నేన గౌరు నాయుడు, రోజా రమణి,ఉన్నమట్ల కబర్ది, బోనం చినబాబు, తులా రామలింగేశ్వర రావు,కొల్లి కొండ ప్రసాద్, జక్కంపూడి కుమార్,పొట్నూరి శ్రీనివాస్,ధనాన్ని సూర్యప్రకాష్,చిన్నమిల్లి గణపతి,కె.సురేష్, నూలి సత్యనారాయణ, బిరుదుకోట శేఖర్, సెడగం సురేంద్ర,బిట్టా లక్ష్మనారాయణ, పీతల శ్రీనివాస్, విన్నకోట గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

మొదటిపేజి తరువాయి

వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించు కోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారాఫిర్యాదుచేసేందుకు, ప్రభుత్వం అందిం చిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam. ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయాను కూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

# కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలి



- గిట్టుబాటు ధర కోసం మరో ఉద్యమం
- ఏపి కోకో రైతుల సంఘం సమావేశం హెచ్చరిక

**పెదవేగి,మేజర్ న్యూస్ :** కోకో గింజలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధర పాలసీ ప్రకటించాలని, అంతర్జాతీయ ధరకు అనుగుణంగా ఫార్ములా ప్రకటించి కోకో గింజలకు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని లేకుంటే కోకో గింజలకు గిట్టుబాటు ధర కోసం మరో ఉద్యమం తప్పదని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రిటైర్డ్ డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ హెచ్చరించారు.ఆదివారం పెదవేగి మండలం విజయరాయి గాంధీ నగర్ లోని సీతారామ కళ్యాణ మండపంలో కోకో రైతుల రాష్ట్ర సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కోకో రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈనెల 8,9 తేదీల్లో ఉద్యాన శాఖ రాష్ట్ర కమిషనర్ కు, వ్యవసాయ శాఖ మంత్రికి వినతి పత్రాలు అందజేసి ఈనెల 12వ తేదీన జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలకు కోకో రైతుల రాయబార కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యాన శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ ప్రకారం కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా ధర ఫార్ములా ప్రకటించి ధర నిర్ణయించి కంపెనీలు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కోకో గింజలు సీజన్ ప్రారంభమైందని మరలా కంపెనీలు సిండికేట్‌గా మారి తక్కువ ధర కొనుగోలు చేసి రైతులను నష్టపరిచే ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ కు సంబంధించిన కోకో గింజలు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ధర పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొళ్ల వెంకట సుబ్బారావు,పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు, పాలడుగు నరసింహారావు,నాయకులు మోరంపూడి సుబ్రహ్మణ్యం, ఎన్.దశరథ రామయ్య వివిధ జిల్లాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

## మేడిశెట్టివారి పాలెంలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం ఎఎస్‌పి సుస్మిత ఆదేశాలపై చింతలపూడి మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతూ పోలీసులు దాడులు నిర్వహించారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ కుమార్ వారి సిబ్బందితో కలిసి మేడిశెట్టివారి పాలెం గ్రామంలో పేకాట శిబిరం పై దాడులు నిర్వహించారు.

10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.6,200 రూపాయల లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు ఎస్ఐ చేశారు.

ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా పేకాట, కోడి పందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, ఆ సమాచారాన్ని వెంటనే డయల్ 112 కు గానీ,నేరుగా చింతలపూడి ఎస్ఐ ఫోన్ 9440796675 గానీ అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలో 8 మందికి ఉద్యోగాలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్లో ఎనిమిది మందికి ఉద్యోగాలు లభించాయి.

గాలెంట్ కెరీర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు 1.32 లక్షల జీతానికి కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ కె.వి సత్యనారాయణ,కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ కిరణ్మయి ఇతర అధ్యాపకులు వీరిని అభినందించారు.

# మహిళా లోకానికి సావిత్రిబాయి ఆదర్శం



- రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వనమాల శ్రీనివాస్

**నర్సాపురం, మేజర్ న్యూస్:** ప్రపంచంలోని మహిళలందరికీ సావిత్రిబాయి పూలే ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వనమాల శ్రీనివాస్ అన్నారు. శనివారం ‹సావిత్రి భాయి పూలే 195 వ జయంతి› సందర్భంగా శ్రీనివాస్ నివాసం దగ్గర సావిత్రిబాయి పూలే జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడాల సునీత అధ్యక్షత వహించి మాట్లాడారు. నియోజకవర్గం అధ్యక్షురాలు వాకా వర లక్ష్మి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మోకా శంకర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోలా కనకరాజు, జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు కోప్పడి ప్రభు,కామడి గంగాధర్, ఉమా మహేశ్వరరావు, గుడాల నాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే భారతదేశం తొలి మహిళా ఉపాధ్యాయురాలు.స్త్రీ విద్య కోసం ఎంతగానో కృషి చేసారు. 1848 లో మహిళల విద్య కోసం స్కూల్ స్థాపించి, ఎన్నో అవమానాలు ఎదురైనా వాటిని తట్టుకుని 4 సంవత్సరాలలో 20 స్కూల్స్ స్థాపించటం జరిగిందన్నారు.

జిల్లా అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ ఆ రోజుల్లో ఎన్నో అవమానాలు ఎదురైనా వాటిని తట్టుకుని స్త్రీ విద్యకు కృషి చెయ్యటం వల్లే ఈ రోజు మహిళలు డాక్టర్లుగా ఇంజనీర్లుగా న్యాయవాదులుగా ఉన్నత స్థాయిలో కొన సాగుతున్నారన్నారు.

## సిఎం చంద్రబాబు దృష్టికి మత్స్యకారుల సమస్యలు

- కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు



**మామిడి కుదురు / నర్సాపురం,మేజర్ న్యూస్ :** ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రోజోలు నియోజకవర్గం మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామంలో మత్స్యకారులతో సమావేశం అయ్యి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక మత్స్యకారుల నుండి వచ్చిన అభ్యర్థనలను ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్లి తద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆదరణ-3 పథకం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని ఉపయోగించుకుని మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉప అధ్యక్షులు లంకే శ్రీను,ఇల్లింగి వెంకట రమణ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు భూపతి రంగరాజు, తిరుమాని ఆచార్య, పట్టా హనుకుమార్, కర్రీ ఏసు, పిండి విశ్వనాదం, పట్టా ఈశ్వరరావు, కొల్లు రాజు, జగతాని సత్తిరాజు, చిలకలపూడి ఏసుబాబు, పెమ్మాడి శ్రీనివాస్, వాతాడి సూరిబాబు, జగతాని అగ్గి రాములు, పట్టా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



**పెనుగొండ, మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పెనుగొండ ఏఎంసీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నపాలెం గ్రామంలో రైతులకు యూరియా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుందని అన్నారు. అధికారుల సూచనల మేరకు వరిచేలకు అవసరమైన మోతాదులోనే యూరియా వినియోగించాలని రైతులకు సూచించారు. రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాబత్తుల తాతాజీ, ఎర్రం శెట్టి దుర్గారావు, కర్రీ శ్రీనివాస్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్



**చాట్రాయి,మేజర్ న్యూస్,** మండలంలోని సోమవారం గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు చాట్రాయి ఎస్సై రామకృష్ణ తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి 7520 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. స్టేషన్ పరిధిలో ఆర్థిక ఇబ్బందులను కలగజేసే పేకాట వంటి జూద క్రీడలను ప్రోత్సహించినా, నిర్వహించినా, పాల్గొన్న కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామకృష్ణ సూచించారు.

# ఎల్.బి.చర్లలో పిహెచ్‌సిని ప్రారంభించిన విప్ నాయకర్





**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎల్.బి.చర్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి చేపట్టిన మరమ్మతులు పూర్తయ్యిన అనంతరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్.బి.చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14 గ్రామాల ప్రజలు ఈ కేంద్రం ద్వారా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. భవనం శిథిలావస్థలో ఉండటంతో ప్రజలు,వైద్య సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని బీహెచ్‌ఈఎల్ సంస్థ సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టి కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించగలిగామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సహకారం అందించిన బీహెచ్‌ఈఎల్ సంస్థను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు,డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ,రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు,ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,జిల్లా డెల్టా కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు,బందెల రవీంద్ర,ఏఎంసీ వైస్ చైర్మన్ గంగాధర్,వలవల కుమార్, వట్టిప్రోలు సతీష్, కటకంశెట్టి సంజీవరావు,సర్పంచ్ గుబ్బల యమునా భానుమూర్తి, కంచర్ల ఫణి, అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ నిర్ణయాల వల్ల విద్యుత్తు అస్తవ్యస్తం



– 'దేశం' ఇన్చార్జి రామరాజు విమర్శ

**నరసాపురం,మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవివేకపూరిత నిర్ణయాల వల్ల రాష్ట్ర విద్యుత్ రంగం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. ఆదివారం సన్రైజ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2019ఉ2024 మధ్య కాలానికి సంబంధించిన విద్యుత్ ఖర్చుల పేరుతో రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఈఆర్‌సీ కూటమి ప్రభుత్వానికి తాజాగా లేఖ రాయడం, గత ప్రభుత్వ తప్పిదాలకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్తం చేసి,ఆ భారాన్ని చివరకు ప్రజలపై మోపే పరిస్థితి తెచ్చారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు బాధ్యతాయుత చర్యలు చేపడుతోందని, గత ప్రభుత్వ తప్పిదాల వల్ల వచ్చిన భారాన్ని సమీక్షించి ప్రజలపై భారం తగ్గించేలా నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. విద్యుత్ రంగంలో పారదర్శకత, స్థిరత్వం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పొత్తూరి రామరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు,సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు,పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడ నరేష్,యూనిట్ ఇంచార్జి కోరాడ పాపారావు,6వ వార్డు ప్రధాన కార్యదర్శి గంధం సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత విద్యావేత్త ఎం.జె.మాణిక్యరావు సేవలు అనిర్వచనీయం






**ఏలూరు, మేజర్ న్యూస్ :** సి.హెచ్.ఎస్.డి.సెయింట్ థెరిస్సా మహిళల స్వయంప్రతిపత్తి కళాశాలలో ప్రఖ్యాత విద్యావేత్త,సామాజిక సంస్కర్త ఎం.జె.మాణిక్యరావు శతజయంతి వేడుకలను భక్తి, గౌరవభావాలతో ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమాన్ని ఎం.జె.మాణిక్యరావు మెమోరియల్ కమిటీ,ఆతిథ్య కళాశాల యాజమాన్యంతో కలిసి,ఆ మహనీయుడి జీవితం, విలువలు,త్యాగాలను స్మరించుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసింది. సభకు ఆంధ్ర క్రైస్తవ కళాశాల,గుంటూరు ప్రిన్సిపాల్, ఎం.జె.ఎం.స్మారక కమిటీ కార్యదర్శి డా.కె.మోజెస్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖ విద్యావేత్తలు,విద్యా శాస్త్రవేత్తలు,ఎం.జె.ఎం.స్మారక కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. వారిలో సెయింట్ థెరిసాస్ మహిళా స్వయంప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ డా.పి.మెర్సీ, ఎం.జె.మాణిక్యరావు కుమారులు ఎం.విజయకుమార్, ఎం.జె.ఎం.మెమోరియల్ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు ఎల్.వెంకటేశ్వర రావు,ఎన్.మహేశ్వర రావు,డా.వి.సోమయ్య శాస్త్రి, ప్రీతం,రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎన్.సి.డేనియల్, రిటైర్డ్ అధ్యాపకులు షేక్ హుస్సేన్,సమన్వయ కర్త డాక్టర్ శ్రీలత తదితరులు ప్రసంగించారు. శతజయంతి వేడుకలలో భాగంగా ఎం.జె.ఎం.మెమోరియల్ కార్యవర్గం 4 డిగ్రీ కళాశాలలు,5 జూనియర్ కళాశాలల విద్యార్థుల కోసం వివిధ సాహిత్య పోటీలను నిర్వహించింది.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రతిభను,సృజనాత్మకతను ప్రదర్శించారు.విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు,ప్రశంసా పత్రాలు ఏర్పాటు చేయగా,మొదటి బహుమతి రూ.1వెయ్యి రెండవ బహుమతి రూ.500గా నిర్ణయించారు.

వేదికపై ఉన్న అతిథులు విజేత విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

కార్యక్రమంలో మాట్లాడిన వక్తలందరూ ఎం.జె. మాణిక్యరావు ఆదర్శప్రాయమైన జీవితం, స్వార్థరహిత సేవాభావం, ఎయిడెడ్ అధ్యాపకుల, ఉపాధ్యాయుల గౌరవం,సంక్షేమం కోసం ఆయన చేసిన జీవితాంత పోరాటాన్ని ఘనంగా స్మరించారు.చివరగా ధన్యవాదాలు సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ చార్జీల తగ్గింపు సిఎంకే సాధ్యం

– మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర ,మేజర్ న్యూస్:** విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై పడకుండా ఉండేందుకు మంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని ఇది చంద్రబాబు ఒక్కడి వల్లే సాధ్యమని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పితాని మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని విద్యుత్ వ్యవస్థానిచితి, ఆర్థిక ఒత్తిడి గందరగోళం వంటివి ఎదుర్కొన్న ప్రజలకు 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం నుండి దిగిపోయేనాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తానని ప్రగల్భాలు పలికారని కానీ అధికారంలో ఉన్న తన ఐదేళ్ల అరాచక పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి దాదాపు 32 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు.2024 కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. తాజాగా 2019– 24 మధ్యకాలంలో సంబంధించి 4498 కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు చేసి ఏపీ ఆర్ సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ గ్రూప్ టాప్లను బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి మరో 20వేలు సబ్సిడీ కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు.


# 6,051 పాస్ పుస్తకాలు పంపిణీ

: మంత్రి నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలంలో ఆగరు గ్రామం నందు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై ఆయన ఫోటోలు ముద్రించి పంపిణీ చేశారని, రైతుల సొంత భూములను ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మభ్య పెట్టాలని చూసారని ఆయన అన్నారు, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములను అనేకచోట్ల కొల్లగొట్టారని, అధికారులను బెదిరించి భూములను కబ్జా చేసిన ఘనత జగన్మోహన్ కే దక్కుతుందని మంత్రి అన్నారు, నియోజకవర్గంలో 6,051 వేల పాస్ పుస్తకాలను జనవరి నెలలో పంపిణీ చేయడం జరిగిందని మిగిలినవి ఫిబ్రవరి నెలలో పూర్తి చేస్తామన్నారు,నరసాపురం ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రన్న పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడే విజయభాస్కర్, పాలకొల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాముల రజిని కుమార్, కర్నేను గౌరి నాయుడు, మీరయ్య, అర్జున్ రాజు, జనసేన నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# 819 కిలోల రేషన్ బియ్యం పట్టివేత



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** టి.నరసాపురం మండల ంలోని మెట్టగూడెంలో ఆది వారం నాయుడు రాజు అనే వ్యక్తి ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 819 కిలోల రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని జంగారెడ్డిగూడెం సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంటు అధికారి జి వెంకటేశ్వరరావు తెలిపారు. వీటిని టి.నరసాపురం రెవిన్యూ అధికారులకు అప్పగించామన్నారు.

# ఏలూరు టీటీడీ కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించండి





**– టీటీడీ బోర్డుకు టీడీపీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి వినతి**

**తిరుపతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి ఆదివారం సందర్శించుకున్నారు. ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం నేరుగా మరో ప్రజా హితకాంక్షకు బాటలు వేస్తూ వచ్చారు. ఏలూరులో 1980లో నిర్మించినటీటీడీకల్యాణ మండపం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ కల్యాణ మండప పున నిర్మాణానికి చర్యలు చేపట్టడంతో పాటు నిర్మాణానికి అవసరమైన రూ.10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చెయ్యాలని టీటీడీ ఈవో సింఘాల్ ను కలసి సిఫార్సు లేఖను అందచేశారు.టీటీడీ చైర్మన్ అందుబాటులో లేకపోవడంతోఆయన కార్యాలయంలోనూ ఎమ్మెల్యే చంటి లేఖను అందచేశారు. అనంతరం బిఆర్ నాయుడుతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కల్యాణ మండపం పునర్నిర్మాణానికి చర్యలు చెప్పట్టాలని కోరారు. అలాగే టిటిడి మెంబర్ జి.భాను ప్రకాష్‌ని కూడా కలిశారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లావెంకట సత్య వరప్రసాద్,బెల్లపుకొండ కిషోర్,జెర్రిపోతుల సత్యనారాయణ, పెనుమత్స శ్రీరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో మద్యం, మాంసం, బిర్యానీ విక్రయాలు,

**– మాజీ డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ ఆరోపణలు**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తిరుమలలో మద్యం, మాంసం, బిర్యానీ విక్రయాలు, అన్యమత ప్రచారం జరుగుతున్నప్పటికిని సరిగా స్పందించలేదని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. టీటీడీ పాలకవర్గం కానీ, కూటమీ ప్రభుత్వం కానీ ఏ విధమైన చర్యలు తీసుకున్నది తెలియ చేయాలన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి అన్న దైవభక్తి ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేదని,భక్తి,భయం,విశ్వాసం కూడా లేదని,దేవుడిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడమే అలవాటుగా పెట్టుకున్నారంటూ చంద్రబాబు తీరుని ఎద్దేవా చేశారు.

## జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్‌ని అభినందించారు, ఈ కార్యక్రమంలో సిరంగి రవి కుమార్ పాల్గొన్నారు. నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తేర ప్రసాద్ విద్యార్థుల అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## సీనియర్ జర్నలిస్ట్ నేలటూరి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి నేలటూరి సత్యనారాయణ ఇటీవల మరణించడం తో ఆదివారం దశదిన కర్మ కావడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్. నేలటూరి సత్యనారాయణ పాత్రికేయ వృత్తిలో అంకుటిత దీక్షతో పనిచేశారని వారు గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ నేలటూరి సత్యనారాయణ తనకు ఎంతో ఆప్తుడని మంచి మిత్రుడు ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,కోలా మధు, చామన శేఖర్, నరేంద్ర పాల్గొన్నారు.

## 11 మందికి సిఎం సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** నియోజవర్గంలో వివిధ ప్రాంతాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు మొత్తం 3,80,452 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదివారం అందజేశారు. ఇందులో భాగంగా కొత్తట గ్రామంకు చెందిన కొప్పనాటి శ్రీనివాసరావుకు 43,584 మోడి గ్రామం చెందిన రావుల నాగలక్ష్మికి 25,920 మొగల్తూరు 2 ప్రాంతానికి చెందిన ఉటాల గబ్రియేలు 72,383, గురుజు భాస్కరరావు 25వేలు, యేరుబండి సాయి దుర్గ 26,218, చెన్నం ప్రకాష్ 63,451లకు చెక్కులు పంపిణీ చేశారు. మొగల్తూరు 3కి చెందిన కొప్పాడ లక్ష్మ 23,063, ఓరుగంటి శ్రీ వెంకట మల్లిఖార్జున రావు (25,178)లకు, ముత్యాలపల్లి గ్రామానికి చెందిన దొంగ వెంకటేశ్వర్లు 25,655, దొంగ కనకలక్ష్మ 20వేలు జగన్నాథపురం గ్రామానికి చెందిన కటికాల సింహాచలంకు 30వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే నాయకర్ వారి గృహాల వద్దే స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమాల్లో పలువురు జనసేన, టిడిపి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం






**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం 21వ వార్డుకు చెందిన కొబ్బరితోట నివాసి నడపన రంగారావు తండ్రి కోటేశ్వరావు,వయస్సు-50 సం.లు,మహంకాళమ్మ గుడి వద్ద నివసిస్తున్నాడు. నిన్న మధ్యాహ్నం ఏలూరు కాలువలో వినాయకుడు గుడి వద్ద పూల కవర్ పడేసేందుకు వచ్చి కాలంలో జారిపడినట్లు స్థానికులు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది,అగ్నిమాపక కేంద్రం ఎస్సై మురళి కొండబాబు కాలువలో తనిఖీలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం రంగారావు మృతదేహాన్ని బ్రిడ్జి సమీపంలో కనుగొన్నారు. అనంతరం శవ పంచనామా నిమిత్తం పోలీసుల సహకారంతో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌కు పలువురి అభినందనలు



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** బిజెపి సీనియర్ నాయకులు కట్నేని కృష్ణ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అభినందనలు తెలిపినట్లు తెలిపారు. తాడేపల్లి ఎస్సార్ కన్వెన్షన్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, చాట్రాయి మండలం చనుబండకు చెందిన జిల్లా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీకర్ బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్‌కు అభినందనలు తెలిపామన్నారు. బిజెపి పార్టీ పట్ల విశ్వాసంతో నమ్మకంతో ముందుకు సాగేవారికి మంచి అవకాశాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు, నివాస్, ఉపాధ్యక్షులు బోను అప్పారావు, బడుగు శ్రీకాంత్, తిరువీధి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో అభివృద్ధి పనులపై సమీక్షించిన జడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, బోలిశెట్టి శ్రీనివాస్ ని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా పరిషత్ నిధులతో ప్రస్తుతం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.

గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయాలు వంటి కీలక పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిని మరింత బలోపేతం చేసే విధంగా జిల్లా పరిషత్ ద్వారా చేపట్టవలసిన కొత్త పనులు, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టాల్సిన ప్రాధాన్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సమన్వయంతో అమలు చేస్తూ, జిల్లా పరిషత్ నిధులు సద్వినియోగం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

# న్యాయవాదుల డైరీని ఆవిష్కరించిన ఐఏఎల్ ప్రతినిధులు



ఏలూరు,మేజర్ న్యూస్ : న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం, న్యాయవాద వృత్తి రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) 2026 డైరీ ని ఏలూరు ఐఏఎల్ ప్రతినిధులు ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఏఎల్ సీనియర్ నాయకులు వాకాడ రాజారావు,జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు,చలసాని కళ్యాణ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది,బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్ ఐఏఎల్ తరపున డైరీ ముద్రించి రాష్ట్రంలో న్యాయవాదులకు అందిస్తున్నారని వారు తెలిపారు. ఐఏఎల్ ఏర్పడిన నాటి నుండి న్యాయవాద వృత్తిలో ఉన్న న్యాయవాదులకు ఎదురవుతున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని వారు పేర్కొన్నారు.కోవిడ్ సమయంలో ఆ తర్వాత కాలంలో రాష్ట్రంలో మరణించిన న్యాయవాదుల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన ఎక్స్గ్రేషియాను సాధించడంలో చలసాని అజయ్ కుమార్ కృషి మరువలేనిదని వారన్నారు. ఐ ఏ ఎల్ ప్రతినిధిగా,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా న్యాయవాదులు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరిలో జరుగుతున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో మరొకసారి చలసాని అజయ్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించవలసిందిగా న్యాయవాదులకు వారు విజ్ఞప్తి చేశారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయవాదులు చిక్కా భీమేశ్వరరావు,బాబు గణేష్,టి రాంబాబు,ఎస్ అజయ్ కుమార్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,ఎఐటియుసి నాయకులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏ అప్పలరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు డి. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువే విలువైన ఆస్తి



ద్వారక తిరుమల,మేజర్ న్యూస్: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, వీరంపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రెడ్డి లోకానంద రెడ్డి వారి సామాజిక సేవలో భాగంగా గుణ్ణంపల్లి జిల్లా పరిషత్తు సంస్కృత ఉన్నత పాఠశాలకు తెలుగు పండిట్ డాక్టర్ మద్దాల పెద్దిరాజు ఆహ్వానం మేరకు విచ్చేసి, ఉదయం ప్రార్థనా సమావేశంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ అలవాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా చదవాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ సద్వినియోగం చేసుకొని,విద్యార్థులు అందరూ నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అలాగే పదవ తరగతి తర్వాత వారికి కెరీర్ గైడెన్స్ గురించి వివరించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో 586 మార్కులు పైబడిన విద్యార్థులకు రూ.10 వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు.పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వరప్రకాశం పుణ్యకుమారి, పెద్దిరాజు, రాజు, గణపతి, శ్రీనివాసరావు, జయశంకర్, రామ్మోహన్, గంగరత్నం, గంగాభవాని, పద్మావతి మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అనంతరం లోకనందరెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# డిసిసి అధ్యక్షులుగా మరోసారి నియమితులైన 'రాజనాల'



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మళ్లీ నియమితులైన రాజనాల రామ్మోహన్ కు పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సీనియర్ నాయకులుగా నిలుస్తూ, అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజనాల రామ్మోహన్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ బాధ్యతలో ఆయన మరింత విజయాలు సాధించాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# హిందూ ఐక్యతతోనే భారత్ బలోపేతం




పెనుగొండ ,మేజర్ న్యూస్: స్థానిక శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి వారి కళ్యాణ మండపంలో హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైక్యపరచాలనే లక్ష్యంతో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) స్థాపనకు నూరేళ్లు పూర్తైన సందర్భంగా సంఘం చేపట్టిన శతాబ్దకాల సేవా ప్రయాణాన్నిసింహావలోకనం చేస్తూ, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే ఉద్దేశంతో ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ఆర్.ఎస్.ఎస్. గోదావరి విభాగ్‌కు చెందిన చింతోజు ప్రసాద్ పాల్గొని,శ్రీ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి విలువలు, సమాజ బాధ్యతలపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ముఖ్య అతిథిగా వాసవి ధామ్ క్షేత్ర పీఠాధిపతి పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) వారు హాజరై, ఆధ్యాత్మిక విలువలు సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ హిందూ సమ్మేళనానికి పెనుగొండ ఉప మండలంలోని పెనుగొండ, వెంకట్రామపురం, వడలి, మునమర్రు, కొరాలపర్రు, దేవ, తామరాడ, సోమరాజుచెర్వు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెనుగొండ శ్రీ వాసవి మహిళా కళాశాల కరస్పాండెంట్ రొంగల రవి కుమార్ మాట్లాడుతూ హిందూ సమాజంలో సమరసత, ఐక్యత మరింత బలపడాలనిఆకాంక్షించారు. మహిళా వక్తగా నూలి అనుపమ ప్రియదర్శిని పాల్గొని హిందూ సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కానూరి వెంకట సత్యనారాయణ, సలాది వీర రాఘవరావు, కానూరి అర్జునరావు ,కొండవీటి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



ఏలూరు, మేజర్ న్యూస్: చదువుల తల్లి, సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి స్థానిక ఆర్ఆర్ పేటలోని బీసీ హక్కుల సాధన పోరాట వేదిక కార్యాలయంలో ఘనంగా జరిగింది ముందుగా బీసీ జేఏసీ ఏలూరు నగర చైర్మన్ కెల్లా కన్నబాబు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, సిఐటియు నాయకులు మంచెళ్ళ ఇస్సాకు,విశ్రాంత ఉద్యోగులు కంచర్ల దక్షిణామూర్తి, కోన ప్రసాదు,జరజాపు ఉమా,బిసి నాయకులు పిచ్చుక ఆదిశేషు తదితరులు సావిత్రిబాయి పూలే కు జోహార్లు అర్పించారు వారి ఆశయ సాధన కోసం పనిచేయటమే వారికి నిజమైన నివాళులని కొనియాడారు. బాలికలకు విద్య నేర్పాలన ఉద్దేశంతో తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగు జాడలలో నడుస్తూ ఆరుగురితో స్కూలు ను ప్రారంభించి 100 నుండి 400మంది వరకు విద్యార్థులను సమీకరించి విద్యాబోధన చేశారని బిసి జేఏసీ చైర్మన్ కేరళ కన్నబాబు తెలిపారు. బీసీ జేఏసీ నాయకులు కేంజింగి రాజు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం పనిచేయటమే ఆమెకు నిజమైన నివాళులని తెలిపారు.

# ప్రమాద స్థితిలో కల్వర్టర్



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం 9వ వార్డు లోని ఏలూరు వారి వీధి లోకి వెళ్లే రహదారిలో మురుగునీటి కాలువ పై గల కల్వర్టర్ సుమారు నెలరోజుల క్రితం దెబ్బతిన్నది. స్థానికులు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకై పెద్ద కర్రను దెబ్బతిన్న కల్వర్టర్ లో పాతారు. ఏ ప్రమాదాలు సంభవించకుండా ఈ కల్వర్టర్‌ను బాగు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# సంక్రాంతి సాంప్రదాయంగా జరగాలి

– కోడి పందాలు, గుండాటలు వేస్తుంటే సమాచారం ఇవ్వండి



నరసాపురం, మేజర్ న్యూస్ : రాబోయేసంక్రాంతి పండుగ సాంప్రదాయ బద్ధంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన చాంబర్లో పోలీస్ అధికారులు,రెవిన్యూ,మండల పరిషత్ ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడ కోడిపందాలు, గుండాటలు,జూదంలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో జరుగుతున్న పరిణామాలను ఇప్పటి నుండే వీఆర్వోలు సేకరించి తెలియజేయాలన్నారు. సంక్రాంతి పండుగకు ఇతర దేశాలు,ఇతర రాష్ట్రాల నుండి కుటుంబ సమేతంగా స్వగ్రామాలు వస్తారని అటువంటి వారంతా సాంప్రదాయ బద్ధంగా జరిగే పండుగను ఆస్వాదిస్తారన్నారు. పట్టణ సిఐ యాదగిరి మాట్లాడుతూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు మండలంలో, పట్టణంలో గాని నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు ముత్యాలరావు, మహిళా ఎస్సై జయలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి వీకే వీరభద్రరావు, ఆర్ ఐ సురేఖ వీఆర్వోలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ తొలగించడనికి కారణం ఏమిటి ?

– మరల నిర్మించడానికి గల పరమార్థం ఏమిటో ?



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం పట్టణ కేంద్రంలో వివాదాస్పదంగా మారిన బస్సు షెల్టర్ అనేక అనుమానాలు, ఒకరిపై ఒకరు వివాదాస్పద వ్యాఖ్యలు తో వాడివేడిగా నడిచిన షెల్టర్ . మొదట తొలగించిన చోటే మరల ఏర్పాటు చేసిన ప్రముఖులు గతంలో నేషనల్ అథారిటీ రోడ్డు సేఫ్టీ వారు ఏ స్థలంలో ప్రయాణికుల అవసరతకు, ప్రజల వినియోగానికి బస్సు షెల్టర్ ను నిర్మించారో అదే స్థానంలో యథావిధిగా బస్ షెల్టర్ను నిర్మించడం తో ప్రజల్లోకి అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.గత కొంతకాలంగా ఆరోగ్య కేంద్రానికి చేరువగా ఉన్నటువంటి షెల్టర్ను సోషల్ వర్కర్ ముప్పిడి చిన్నబాబు ఆధ్వర్యంలో ఎన్ హెచ్ అథారిటీ వారి సహాయ సహకారాలతోనే తొలగించిన షెల్టర్ ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిపోయే రోగులకు సౌకర్యార్థం ఏర్పాటు చేశారని వినికిడి వినిపించిన ,గ్రామానికి చెందినటువంటి కొంతమంది యువత బల్ షెల్టర్ నిర్మించడంలో కొంతమంది వ్యక్తులు అవకతవకలు పాల్పడినట్లు అనుమానిస్తూ స్థానిక ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారులు ఆదేశాలతోనే మరల బస్ షెల్టర్ ను మునిపట్టి ప్రదేశానికి మార్చడం జరిగిందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. ఏదేమైనా బస్ షెల్టర్ విషయంలో జరిగినటువంటి అవకతవకలు,అనుమానాలను నివృత్తి చేయాలని ప్రజలు కోరారు.

## 5వ సారి మండల టిడిపి అధ్యక్షులుగా మోగపర్తి సోంబాబు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా మోగపర్తి సోంబాబు ఎన్నిక య్యారు. ఏలూరు ఎమ్మెల్యే, తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటి ఆయనకు నియామక ఉత్తర్వులు అందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.మోగపర్తి సోంబాబు 5వ సారి మండల అధ్యక్షులుగా ఎన్నిక వ్వటంతో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన పోలవరం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా గతంలో పనిచేశారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు సోంబాబుని అభినందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోగపర్తి సోంబాబు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టి పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు దేవాలయాలు కేంద్ర బిందువు : వేదుల జనార్ధన్ మాస్టర్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** హిందూ ధర్మ, సంస్కృతి పరిరక్షణకు, దేవాలయాలు కేంద్ర బిందువుగా మారాలని రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రముఖ్ వేదుల జనార్ధనరావు పిలుపునిచ్చారు. ఆదివారం జీలుగుమిల్లిలోని రామన్నపాలెం శ్రీ కోదండ రామాలయం వద్ద సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల సమరసత సేవ ఫౌండేషన్ ధర్మ విస్తారకులు బొంతు రామకృష్ణ అధ్యక్షతన ధార్మిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేదుల జనార్ధన్ మాట్లాడుతూ దళిత, గిరిజన వాడలలో హిందూ దేవాలయాల నిర్మాణానికి సమరసత సేవా ఫౌండేషన్ కృషి చేస్తున్నదని అన్నారు. మత మార్పిడిలకు, దుష్ప్రచారాలకు వ్యతిరేకంగా హిందువులు సంఘటితం అవ్వాలన్నారు. సత్సంగాలు, భజనలు ద్వారా ధార్మిక చైతన్యానికి ఎస్ఎస్ఎఫ్ శ్రమిస్తున్నదని అన్నారు. దళితవాడలలో దైవభక్తి, హిందూ ధర్మ జీవన విధానాన్ని ప్రచారానికి, ప్రజల్లో అవగాహనకు ఎస్ఎస్ఎఫ్ పనిచేస్తున్నదని బొంతు రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డివిజన్ ఎస్ఎస్ఎఫ్ ఖండ ప్రముఖ్ మంగళగిరి సతీష్,తెల్లం వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఎఫ్ మహిళా ప్రముఖు ముంజు సత్యావతి, ముత్త బోయిన వెంకటరమణయ్య, బుద్ధుల వెంకటేశ్వరరావు, బుడిపే టి శంకరయ్య, పసుపులేటి కృష్ణమోహన్, రేపాక గోపాలం, జువ్వ పోసి బాబు, కోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## 7 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న పౌర సరఫరాల అధికారులు



**అగిరిపల్లి ,మేజర్ న్యూస్ :** ఆగిరిపల్లిలో ఆగి ఉన్న ఏపీ 04 టిడబ్ల్యూ 1955 మినీ లారీలో 7 టన్నులతో ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు. ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్లో మినీ లారీని అప్పగించిన డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు. పోలీస్ స్టేషన్ నుంచి పారిపోయిన లారీలోని వ్యక్తి మహమ్మద్ రఫీ. మహమ్మద్ రఫీకి డిటి వెంకటేశ్వరరావు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ చేసిన రఫీ,డ్రైవర్ కాసిం సాహెబ్ డ్రైవర్ కూడా పరారీలో ఉన్నట్లు తహసిల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు.

## బీసీ రక్షణ చట్టం ఆమోదం : సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీటీసీ 'నాలి'



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బీసీల రక్షణ కొరకు బీసీ రక్షణ చట్టం ఆమోదం తెలపడంపై పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు రక్షణ చట్టం తీసుకువస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. బీసీలకు వెన్నంటే ఉండి కంటికి రెప్పలా కాసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. బీసీ కులాలన్నీ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాయన్నారు. విరుతోపాటు టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాదర్‌లు అమ్మన రాజా,మోజెస్ గురు పట్టాభిషేక వేడుకలు





**దెందులూరు, మేజర్ న్యూస్ :** గ్రామ శివారు ప్రాంతాల్లోఆధ్యాత్మిక సేవలు విస్తరణకు కృషి చేస్తున్న దెందులూరు ఆర్.సి.యం ఫాదర్ గోడి అమ్మన్ రాజ, వేగవరం ఫాదర్ మోజస్ అభినందనీయులని దెందులూరు, వేగవరం ఆర్సీఎం సంఘాల ప్రజలు అన్నారు. ఆదివారం ఫాదర్ అమ్మన్ రాజ,ఫాదర్ మోజస్ ల గురు పట్టాభిషేక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్.సి.యం పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపదేశీయులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సత్కరించారు జ్ఞాపికలను అందజేశారు.

# అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రధ సేవ

**అన్నవరం, మేజర్ న్యూస్ :** శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రీ సత్యదేవుని రధ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి రథ వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.

రథసేవ కార్యక్రమంలో చిన్నారు లతో భరతనాట్యం చూడముచ్చటగా జరిగింది. ఈ రథ సేవ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, దేవస్థానం సూపరిడెంట్, దేవస్థాన అధికారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తోటకూర వెంకటేశ్వర్లు,డాక్టర్ చైతన్య శేఖర్ మృతికి నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇటీవల మరణించిన చార్వాక పత్రిక సంపాదకులు ,హేతువాద సాహిత్యాన్ని పరిచయం చేసిన తోటకూర వెంకటేశ్వర్లు కు, తూర్పుగోదావరి జిల్లా హేతువాద సంఘం అధ్యక్షులు డాక్టర్ చైతన్య శేఖర్ మృతికి జిల్లా హేతువాద సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక స్ఫూర్తి భవనంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. సంస్మరణ కార్యక్రమానికి హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామాంజనేయులు అధ్యక్షత వహించారు. విశ్రాంత సైన్సు ఉపాధ్యాయులు ముత్యాల సాంబశివరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఎం.ఎన్.రాయ్,రావిపూడి వెంకటాద్రి రచనలతో ప్రభావితమై రాడికల్ హ్యూమనిస్ట్‌గా తోటకూర వెంకటేశ్వర్లు మారారని తెలిపారు. తోటకూర వెంకటేశ్వర్లు చార్వాక పత్రిక నడిపిన తర్వాత ఆయన పేరు చార్వాక వెంకటేశ్వర్లు గా మారిందని అన్నారు. వెంకటేశ్వర్లు,డాక్టర్ చైతన్య శేఖర్ ఇద్దరు హేతువాదాన్ని,నాస్తిక వాదాన్ని అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని సాంబశివరావు పేర్కొన్నారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హేతువాద భావజాలం అంటే శాస్త్రీయ భావజాలం అని దానిని ప్రసారం చేయవలసిన ఆవశ్యకత అభ్యుదయ వాదులపై ఉందని అన్నారు.

గతంలో హేతువాదము, నాస్తిక వాదము,శాస్త్రీయ భావజాలంవంటి విషయాలను విద్యార్థులు ఆసక్తిగా చర్చించుకునే వారిని,అటువంటి వాతావరణాన్ని మరల తీసుకురావడానికి హేతువాద సంఘం వారు కృషి చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు బి.సోమయ్య కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి శ్రీనివాస్ డాంగే,పుప్పాల కన్నబాబు,చిలుకూరి రమేష్ కుమార్,వాకాడ రాజారావు,గంగాధర రావు, శేఖర్,ఎస్ సంజీవరావు, పి కిషోర్,జి రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ శాస్త్రీయ భావజాల ప్రసారానికి కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.

## భక్తి పరవశం - శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్ఆర్ పేటలోని వేంకటేశ్వర స్వామి త్రిస ప్తాహ బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతు న్నాయి.స్వామి, అమ్మ వార్లను నేత్రపర్వంగా అలం కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళావేదికపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.శ్రీపాద శ్రీవల్లభ కూచిపూడి నాట్య నిలయం వారి ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.

# ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి






**– ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి**

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఆదివాసీల సమస్యలపై నిర్వీర్యమంగా పోరాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి అన్నారు.మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద ఆదివాసి జాతిపిత జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ బొజ్జి రెడ్డి మాట్లాడుతూ గిరిజన సంక్షమం కోసం అభివృద్ధి కోసం చేయవలసిన పనులు చాలా ఉన్నాయని వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ మన సాంప్రదాయ భాషలో మాట్లాడన మామూలుగా మాట్లాడన అని అడగ్గా సభకు వచ్చిన ప్రజానికం మన సాంప్రదాయ భాషలోనే మాట్లాడమని కోరారు.మన జాతి వల్లే ఎమ్మెల్యేగా గెలిచానని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బుట్టాయిగూడెంలో జైపాల్ సింగ్ ముండా మ్యూజియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటు ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. ఐటీడీఏ పీవో రాములు నాయక్ మాట్లాడుతూ గిరిజనులు చదువుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మ,ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు తెల్లం రాములు,సోదెం ముక్కయ్య,సోదెం రాజు,ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ కుంజ నాగేశ్వరరావు,రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు, సరియం నాగేశ్వరరావు, మడకం వెంకటేశ్వరరావు, కొవ్వాసుశ్రీనివాస్,పాయం పోసియ్య, మడకం కన్నప్పరాజు,సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ వెంకన్నబాబు తదితరులు ఉన్నారు.

# కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ : తహసిల్దార్ నాగార్జున



**ఉండి, మేజర్ న్యూస్:** ఉండి మండల వ్యాప్తంగా రీ సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో రైతులకు వారి పంట పొలాలకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఈనెల 5వ తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందని మండల తాహసిల్దార్ కావడి నాగార్జున ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలో కొన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని కొన్ని గ్రామాల్లో సర్వే మిగిలి ఉందని సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సభలు ఏర్పాటు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సర్వే పూర్తికాని గ్రామాల్లో రైతులు తమ పంట పొలాలకు సంబంధించిన దస్తావేజులు తీసుకువచ్చి సర్వే సిబ్బందికి అందజేసి సహకరించాలని తద్వారా సర్వే త్వరితగతిన పూర్తికావడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

# ఆధునిక పరిజ్ఞానంతో భూ రికార్డుల డిజిటలైజేషన్





**– రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి పార్థసారధి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** భూ రికార్డులను ఎవరూ మార్పు చేసేందుకు వీలులేకుండా ఆధునిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్ చేస్తున్నామని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో మీ భూమి.. మీ హక్కు కార్యక్రమంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు మంత్రి పార్థసారధి అందించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి హక్కులను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించే పాలనను ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు.పేదవారు రూపాయి,రూపాయి దాచుకుని కొనుకున్న భూములపై వారికి హక్కులు లేకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చిందని,గత ప్రభుత్వం రాజకీయ కక్షలతో రెవిన్యూ రికార్డులలో భూముల వివరాలను తమ రాజకీయ అనుయాయులకు అనుకూలంగా మార్పులు చేసిందని,దీని కారణంగా జిరాయితీ భూములను సైతం22ఎ వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేరి,ఎంతో మంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ల్యాండ్ టైటలింగ్ ఆక్ట్ ద్వారా భూములపై భూమీ యజమానికి హక్కు ఉన్నాది, లేనిదీ తెలియకుండా చేశారన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలపై ఉండాల్సింది రాజముద్ర అని, ఎవరో వ్యక్తి ఫోటో కాదన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తమ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవిన్యూ, భూ సమస్యలను నిర్దిష్టమైన సమయంలోగా పరిష్కరించాలని మంత్రులను అధికారులను ఆదేశించారన్నారు.

ఇటీవల 22ఎ భూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకుని వివాదాస్పదం కానీ భూములను 22ఎ నుండి తొలగించారన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసే పథకాలపై ప్రజల అభిప్రాయాలను తీసుకుని మరింత పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా అమలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## సాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలి : మంత్రి పార్థసారథి



**చాట్రాయి, మేజర్ న్యూస్ :** సాగునీటి సరఫరా సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర శాఖా మాత్యులు కొలుసు పార్థసారథి సూచించారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామం సి కె పాడు ఛానల్ సప్లై అధ్యక్షుడు మంచిన పూర్ణచంద్రరావు ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి కొలుసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగినీటిని సరఫరా చేయాలన్నారు. పట్టణాలకు పట్టుకొమ్మలు పల్లెలు కాబట్టి పల్లెలో అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతు సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ముందు ంటుందన్నారు. క్యాలెండర్లో రైతులుకి అవసరమైన ముఖ్యమైన తేదీలు వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని పొందుపరి చినట్లు అధ్యక్షులు మంచిన పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వం రావు, వైస్ ప్రెసిడెంట్ సోమవారపు సోమేశ్వరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పామర్తి రాజేష్,బొంతు రాంబాబు, మోరంపూడి వెంకట్రామ్, పబ్బు శ్రీను,పామర్తి చేన్నారావు, మోదు గుముడి రమేష్, మోనూరి రమేష్ ,కంచర్ల శ్యామలరావు,నరదల అంజిబాబు,అబ్బాదాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా సుదర్శన హెూమం



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం ఇలపర్రు గ్రామంలో కొలువైయున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పెద్దింటి కోదండ రామాచార్యులు,వాడపల్లి శ్రీనివాసాచార్యులు వేదమంత్రోచ్ఛారణల మధ్య అష్టోత్తర శతకలశ స్నాపన, శ్రీ సుదర్శన నరసింహ హెూమం,లక్ష తులసి పూజ మహెూత్సవాలను 13 మంది దంపతుల చే భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు.భక్తులకు సామూహిక అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

## పంచాయతీరాజ్ మినిస్టీయల్ జిల్లా సహాయ కార్యదర్శిగా కాకరపర్తి ఎన్నిక



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్:** పంచాయతీ రాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం వారికి కేటాయించిన హక్కుల కోసం పాటుపడతానని నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా సహాయక కార్యదర్శి స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల సహాయ కార్యదర్శిగా కోయిలగూడెం గ్రామానికి చెందిన కాకరపర్తి స్వామి ఎన్నికవ్వడం జరిగిందని ఆయన మీడియా తెలిపారు. ప్రస్తుతం కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులను నిర్వర్తిస్తూ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ జంగారెడ్డిగూడెం సమితి అధ్యక్షులుగా కొనసాగుతున్నానని ఆయన తెలియజేశారు.సహాయ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి స్వామికి ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు చోడగురి శ్రీనివాస్, అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని స్వామి తెలిపారు.